aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTVNETWORK

తెలుగు దినపత్రిక
నమస్తే మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శనివారం
7-02-2026 సంపుటి : 01 సంచిక : 13 పేజీలు : 08 వెల : ₹ 5/- RNI NO : TGTEL/26/A0738
Published From HYDERABAD,VIJAYAWADA తెలంగాణ , ఆంధ్రప్రదేశ్. www.mahaaprabha.com MAHAAPRABHA.DAILY

BESQATI
besqati.com
Contact : info@besqati.com

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

- ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్, ఫిబ్రవరి 06 (మహాప్రభ ) మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత

-మిగతా 3 లో

## నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శం

### ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం



- కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కేసీఆర్, కేటీఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

నిజామాబాద్, ఫిబ్రవరి 06 (మహాప్రభ ) నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం.

-మిగతా 3 లో



## బీజేపీ, బీఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు

## మెరిసిన యంగ్ ఇండియా

- ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!
- భారీ శతకంతో వైభవ్ విధ్వంసం..
- ఇంగ్లాండ్ జట్టు భారత్ బౌలర్ల ధాటికి 40.1 ఓవర్లకే కూప్పకూలింది
- 101పరుగుల తేడాతో అద్భుతమైన విజయం
- సీఎం ఫాల్కన్ చేసిన సెంచరీ వృథా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 06 (మహాప్రభ ) అండర్-19లో వరల్డ్ కప్‌లో యంగ్ ఇండియా గ్రాండ్ విక్టరీ సాధించింది. 101పరుగుల తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన ఇండియా 50ఓవర్లకు గాను 9 వికెట్లు కోల్పోయి 411 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనకు దిగిన ఇంగ్లాండ్ జట్టు భారత్ బౌలర్ల ధాటికి 40.1 ఓవర్లకే కూప్పకూలింది. 10 వికెట్లు కోల్పోయి 311 రన్స్ చేసి భారత్ నిర్దేశించిన కొండంత లక్ష్యాన్ని ఛేధించలేకపోయింది. సీఎం ఫాల్కన్ చేసిన సెంచరీ వృథా అయిపోయింది. భారత్ బౌలర్లు అభిరీష్ 3, దీపేష్,చౌహాన్ 2, కిలాన్ పటేల్,మాత్రే తలో వికెట్లు తీశారు. గ్రూప్‌లో దశలో అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధించిన ఇండియా టీం...శుక్రవారం జింబాబ్వేలోని హరారే వేదికగా జరిగిన ఫైనల్ ఫైట్‌లో కూడా అదే జోరును కొనసాగించింది.





-మిగతా 3 లో

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్..

### ముగ్గురు మావోయిస్టులు, ఒక కమాండో మృతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 06 (మహాప్రభ ) : మహారాష్ట్ర లోని గడ్చిరోలి లో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. నిన్న (గురువారం) ఉదయం నుంచి భద్రతాబలగాలు, మావోయిస్టుల (మీుశీఱర౦) మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల్లో ఒక కమాండో కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు.



-మిగతా 3 లో



## ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి..

- 24 మంది మృతి.. 100 మందికి గాయాలు
- బాధితుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం
- ఇస్లామాబాద్‌లోని, షెహజాద్ పట్టణం, తర్లాయ్ ఇమాంబర్గా వద్ద దాడి..
- మసీదులో మధ్యాహ్నం ప్రార్థనల అనంతరం, మెయిన్ గేట్ వద్ద ఈ ఆత్మాహుతి దాడి
- మసీదు గేటుతోపాటు, చుట్టుపక్కల బిల్డింగులు కూడా ధ్వంసం

ఇస్లామాబాద్ ఫిబ్రవరి 06 (మహాప్రభ ) పాకిస్తాన్ రాజధాని, ఇస్లామాబాద్‌లో శుక్రవారం ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో దాదాపు 24 మంది మరణించగా, 100 మందికిపైగా గాయపడ్డారు. ఇస్లామాబాద్‌లోని, షెహజాద్ పట్టణం, తర్లాయ్ ఇమాంబర్గా వద్దగల మసీదులో మధ్యాహ్నం ప్రార్థనల అనంతరం, మెయిన్ గేట్ వద్ద ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ఘటనలో 24 మంది మరణించగా, 100 మంది గాయపడ్డారు. బాధితుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా దళాలు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డవారిని స్థానిక ఆస్పత్రికి తరలిస్తున్నారు. పాకిస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిమ్స్),

-మిగతా 3 లో

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

### పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం



- మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతాం
- అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యం
- కబ్జాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తాం
- మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ
- కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
- మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

హైదరాబాద్ ఫిబ్రవరి 06 (మహాప్రభ ) తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని..

-మిగతా 3 లో




## విద్యను భారంగా భావించకూడదు.

- కలలు కనకపోవడం నేరం ...కచ్చితంగా కలలు కనాలి
- జీవితంలో ప్రతిదానిలో సమతుల్యత ఉండాలి
- మీరు ఒకవైపే వంగి ఉంటే కచ్చితంగా పడిపోతారు'
- మహిళా క్రికెట్ టీమ్ సభ్యులను కలిసిన విషయాన్ని ప్రస్తావించిన మోడి
- నేను వారి కథలు విన్నప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి
- పరీక్షా పే చర్చ' 9వ ఎడిషన్ సందర్భంగా మోడీ ఎగ్జామ్ వారియర్స్‌తో సంభాషణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 06 (మహాప్రభ ) కలలు కనకపోవడం నేరం అని ప్రధాని మోడీ విద్యార్థులకు చెప్పారు. పెద్ద కలలు కనాలి. ఆ కలల సాకారం చేసుకోవడానికి కార్యాచరణ ఉండాలని మోడీ విద్యార్థులకు సూచించారు. సిబిఎస్ఇ, ఐఎస్‌సిఇ, ఇతర బోర్డ్ ఎగ్జామ్స్ సమీపిస్తున్న తరుణంలో 'పరీక్షా పే చర్చ' 9వ ఎడిషన్ సందర్భంగా మోడీ ఎగ్జామ్ వారియర్స్‌తో సంభాషించారు. మోడీతో వివిధ రాష్ట్రాల విద్యార్థులు ముచ్చటించారు. గుజరాత్‌లోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూరు, రారుపూర్, గౌహతిల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన సంభాషణలు జరిగాయి.

-మిగతా 3 లో



## అఖండ భారతాన్ని ఖండఖండాలుగా చేస్తాం..

- భారత వ్యతిరేక కుట్రలకు మళ్లీ పాక్ ఆజ్యం
- భారత్ అంతుచూస్తామంటూ, దేశాన్ని విడదీస్తామంటూ ప్రగల్భాలు
- తాజాగా లష్కర్ ఏ తయిబా తీవ్రవాద సంస్థకు చెందిన కీలక నేత ఇండియాకు హెచ్చరికలు జారీ
- ఢిల్లీని వణికిస్తామని, కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తామని బహిరంగంగా హెచ్చరిక

ఇస్లామాబాద్ ఫిబ్రవరి 06 (మహాప్రభ ) భారత్‌పై పాక్ కుట్రలు ఆగడం లేదు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పినా.. ఆ దేశ వైఖరిలో మార్పు రావడం లేదు. భారత వ్యతిరేక కుట్రలకు మళ్లీ పాక్ ఆజ్యం పోస్తోంది. పాక్‌ను స్వర్గధామంగా ఎంచుకున్న ఉగ్రవాదులు ఆ దేశం నుంచి ఇండియాకు బహిరంగ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. భారత్ అంతుచూస్తామంటూ, దేశాన్ని విడదీస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. తాజాగా లష్కర్ ఏ తయిబా తీవ్రవాద సంస్థకు చెందిన కీలక నేత ఇండియాకు హెచ్చరికలు జారీ చేశాడు. లష్కర్ అగ్రనేతల్లో ఒకడు అయిన సయ్యద్ అబ్దుల్ రెహమాన్ నక్వీ ఒక కార్యక్రమంలో ఇండియాకు వార్నింగ్ ఇచ్చాడు. దేశాన్ని విడదీస్తామని, ఢిల్లీని వణికిస్తామని, కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తామని బహిరంగంగా ప్రకటించాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడి వారు నిర్వహించుకునే కాశ్మీర్ సమగ్రతా దినం సందర్భంగా పాక్‌లోని లాహోర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రెహమాన్ నక్వీ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా నక్వీ మాట్లాడుతూ అఖండ భారతాన్ని ఖండఖండాలుగా చేస్తామన్నాడు. "అఖండ భారతాన్ని విడదీస్తాం. ఆగ్రాను మండిస్తాం. ఢిల్లీని వణికిస్తాం. జమ్మూ-కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తాం" అని నక్వీ అన్నాడు.ఇండియాలోని ప్రధాన నగరాలపై దాడులు చేయాలని అక్కడివారికి

-మిగతా 3 లో

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకులు బాగుపడతాయి

- జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్
- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు

సంగారెడ్డి,ఫిబ్రవరి 06 (మహాప్రభ ) కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు.



-మిగతా 3 లో

నమస్తే మహాప్రభ

# గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేం

**న్యూఢిల్లీ : - ఫిబ్రవరి 06 (మహాప్రభ )**

ఏ మహిళను కూడా తాము ఇష్టంలేని గర్భం కొనసాగించాలని ఒత్తిడి చేయలేమని సుప్రీంకోర్టు (ాబజూతీవవవ జశీబతీ) స్పష్టం చేసింది. అవాంఛిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం ఈవిధంగా స్పందించింది. తనకు ఇష్టం లేకపోయినా గర్భం కొనసాగించాలని తాము ఏ మహిళను ఒత్తిడి చేయలేమని పేర్కొంది. మైనర్ గా ఉండి గర్భవతి అయిన ఓ బాలిక 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకునేందుకు అనుమతి కోరుతూ పిటిషన్ వేసింది. దాంతో గర్భవిచ్ఛిత్తికి ఆమెకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం పక్కనపెట్టింది.కాగా మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ బాలిక స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17 ఏళ్లు. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు.




ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణిగా ఉంది. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. దాంతో ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణి నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదలివేయాలని సూచించింది. అయితే ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ మరో మార్గం లేదని పేర్కొంది. ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.ఇలాంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని, అది మరింత ప్రమాదకరమని చెప్పింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎలాంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తాజా తీర్పు చెప్పింది.

# ఢిల్లీలో అమ్మాయిల మిస్సింగ్.

## తప్పుడు ప్రకటనలు నమ్మొద్దంటున్న పోలీసులు

**న్యూఢిల్లీ : - ఫిబ్రవరి 06 (మహాప్రభ )**

ఢిల్లీలో ఇటీవల అమ్మాయిలు ఎక్కువగా తప్పిపోతున్నారంటూ స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ పరిధిలోని యూజర్ల వాట్సాప్, సోషల్ మీడియాలో ఈ అంశానికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. దీంతో అక్కడి మహిళలు, యువతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ పోలీసులు స్పందించారు. ఆన్‌లైన్‌లో జరుగుతున్న ఇలాంటి ప్రచారాన్ని నమ్మొద్దని, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని పోలీసులు సూచించారు. ఇదంతా ప్రజల్ని భయపెట్టడానికి జరుగుతున్న ఆన్‌లైన్ పెయిడ్ ప్రచారం అని, వైరల్ కంటెంట్ ఒరిజినల్స్‌ను విశ్లేషించి చెబుతున్నామని తెలిపారు. అమ్మాయిలు ఎక్కువగా మిస్ అవుతున్నారంటూ కొందరు చేస్తున్న పెయిడ్ ప్రచారాన్ని నమ్మవద్దని, ఇలాంటివి ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు హెచ్చరించారు. ఢిల్లీ పోలీసులు





వెల్లడించిన డాటా ప్రకారం.. గత జనవరి 1 నుంచి 15 వరకు ఢిల్లీ నగరంలో 807 మంది కనిపించకుండా పోయారు. సగటున రోజుకు 54 మంది తప్పిపోయారు. వీరిలో 509 మంది స్త్రీలు, 298 మంది పురుషులు. ఇందులో 191 మంది మైనర్లు, 616 మంది పెద్దవారు. జనవరి 1 నుంచి జనవరి 27 వరకు ఉన్న డేటా ప్రకారం.. తప్పిపోయిన వారిలో 235 మందిని పోలీసులు గుర్తించగా.. 572 మంది ఆచూకీ ఇంకా దొరకలేదు. సగటున రోజుకు 27 మంది తప్పిపోగా, 9 మందిని గుర్తించారు. మొత్తంగా 181 మందిని గుర్తించారు. వీరిలో 90 మంది పురుషులు, 91 మంది స్త్రీలు ఉన్నారు. 435 మంది పెద్దవారి ఆచూకీ ఇంకా తెలియలేదు. అయితే.. ఈ డేటా ప్రకారం.. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మిస్సింగ్ కేసులు ఏమీ పెరగలేదని పోలీసులు అంటున్నారు. ఇంకా చెప్పాలంటే ఈ జనవరిలో మిస్సింగ్ కేసులు తగ్గాయని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సంజయ్ త్యాగి అన్నారు. అందువల్ల మహిళలు ఎక్కువగా తప్పిపోతున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. అయితే, ఈ ప్రచారంపై అధికార బీజేపీ స్పందించింది. హిందీ చిత్రం మర్దానీని ప్రమోట్ చేసేందుకే ఈ తరహా ప్రచారాన్ని మొదలుపెట్టారని విమర్శిస్తోంది. మరవైపు ప్రతిపక్ష ఆప్ మాత్రం బీజేపీపై విమర్శలు గుప్పిస్తోంది. ఢిల్లీని మిస్సింగ్ పీపుల్ సిటీగా మారుస్తున్నారని మండిపడింది.

# విదేశాల నుంచి 23 వేల మంది భారతీయుల బహిష్కరణ..

## 2025 గణాంకాలు విడుదల

**న్యూఢిల్లీ : - ఫిబ్రవరి 06 (మహాప్రభ )**

తమ దేశంలో ఉంటూ, నిబంధనలు పాటించని విదేశీయుల్ని ఆయా దేశాలు బహిష్కరించడం సహజమే. అలాగే విదేశాల్లో ఉంటున్న భారతీయుల్ని కూడా అక్కడి నిబంధనలు పాటించకుంటే బహిష్కరించి, తిరిగి పంపిస్తారు. ఇలా గతేడాది ఏకంగా వివిధ దేశాల నుంచి 22,900 మంది భారతీయుల్ని ప్రపంచ దేశాలు బహిష్కరించాయి. దీనికి సంబంధించి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ తాజాగా పార్లమెంట్‌లో ఒక నివేదిక విడుదల చేసింది.2025లో విదేశాల నుంచి 22,900 మంది భారతీయులు బహిష్కరణకు గురైనట్లు కేంద్రం వెల్లడించింది. అయితే, ఎక్కువ మంది అనుకునేటట్లు ఇండియన్స్‌ను ఎక్కువగా తిరిగి పంపించిన దేశం



అమెరికా కాదు. సౌదీ అరేబియా నుంచి ఎక్కువ మంది ఇండియన్స్ గతేడాది బహిష్కరణకు గురయ్యారు. ఇందులో జెద్దా నుంచి ఏకంగా 8,921 మంది, జెద్దా నుంచి 4,335 మంది ఒక్క ఏడాదిలోనే బహిష్కరణకు గురై తిరిగి ఇండియాకు వచ్చేశారు. ఆ తర్వాత యూఏఈ నుంచి ఎక్కువ మందిని బహిష్కరించారు. వీరిలో 7,896 మంది భారతీయులు దుబాయ్ నుంచి, 1,662 మంది అబుదాబి నుంచి డిపోర్ట్ అయ్యారు. ఎక్కువ మంది డ్రీమ్ కంట్రీ అమెరికా నుంచి గతేడాది 3,806 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాతి స్థానాల్లో మలేసియా నుంచి 1,675 మంది, మయన్మార్ నుంచి 1,065 మంది, సింగపూర్ నుంచి 300 మంది, మాల్దీవ్స్ నుంచి 150 మంది, యూకే నుంచి 70 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఇలా తిరిగొచ్చిన భారతీయుల్లో అత్యధికులు విదేశాలకు వెళ్లేముందు తమ ఏజెంట్లకు సగటున ఒక్కొక్కరు రూ.50 లక్షల వరకు చెల్లించుకున్నారు. కొందరు ఆస్తులు అమ్మడం, తనఖా పెట్టడం చేసి మరీ వెళ్లారు. అయితే, తప్పుడు వీసాలు, సరైన ధృవపత్రాలు లేకపోవడం, అక్కడి నిబంధనలు పాటించకపోవడం వంటి కారణాల వల్ల ఆయా దేశాలు భారతీయుల్ని తిరిగి ఇండియాకు పంపించేశాయి. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం బాధితులకు అవసరమైన సాయం అందిస్తుందని ప్రభుత్వం తెలిపింది.

# ప్రజలే మిమ్మల్ని తిరస్కరించారు..పీకేకు సుప్రీం చురక

**న్యూఢిల్లీ : - ఫిబ్రవరి 06 (మహాప్రభ )**

బీహార్ ఎన్నికల ఫలితాలను సవాల్ చేస్తూ జన్ సురాజ్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టి వేసింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది.విచారణ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'మీ పార్టీకి ఎన్ని



ఓట్లు వచ్చాయి? ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు, మీరేమో న్యాయ వ్యవస్థను వేదికగా చేసుకొని ప్రచారం పొందాలని చూస్తున్నారు' అని అన్నారు. జన్ సురాజ్ సమస్య దేశ వ్యాప్త సమస్య కాదని.. కాబట్టి పాట్నా హైకోర్టులోనే ఈ విషయాన్ని తేల్చుకోవాలని కోర్టు సూచించింది.

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలకు ముందు ఆందోళనలు..


## యూనస్ ఇంటి ముందు ఉద్యోగుల నిరసన



**న్యూఢిల్లీ : - ఫిబ్రవరి 06 (మహాప్రభ )**

బంగ్లాదేశ్‌లో మరో వారం రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే, ఎన్నికలకు ముందు బంగ్లా రాజధాని ఢాకాలో మరోసారి ఆందోళనలు మిన్నంటాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక దేశాధినేత ముహమ్మద్ యూనస్ ఇంటి వద్ద ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఆందోళన చేశారు. తమకు వేతనాలు పెంచాలని, తొమ్మిదవ పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ ఢాకాలోని యూనస్ అధికారిక నివాసం వద్ద ఆందోళన బాటపట్టారు.శుక్రవారం ఉదయం నుంచి వారు నిరసన ప్రదర్శన చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఎన్నికైతే మళ్లీ తమకు వేతనాల పెంపు ఉండదని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అందుకే నిరసనలకు దిగారు. అయితే, ఆందోళనకారుల్ని అడ్డుకునేందుకు అక్కడి భద్రతా దళాలు ప్రయత్నించాయి. దీంతో అటు ఆందోళనకారులకు, ఇటు భద్రతా సిబ్బందికి మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ ఘర్షణల్లో 15 మంది వరకు గాయపడ్డట్లు తెలుస్తోంది. హై సెక్యూరిటీ ఉన్న యూనస్ ఇంటిలోపలికి చొచ్చుకెళ్లేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. బారికేడ్లు తొలగించి, గేట్లు ఎక్కి మరీ ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. వాటర్ కెనాన్లు ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారుల్ని అడ్డుకోలేకపోయారు. పైగా వీరు పోలీసులపై తిరుగబడ్డారు. ఇరువర్గాల తోపులాటతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ ఘటనల్లో 15 మంది గాయపడ్డారు. బంగ్లాదేశ్‌లో 2024లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి.. అంటే 18 నెలలుగా బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వమే నడుస్తోంది. అందుకే కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఈనెల 12న దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు యూనస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. కానీ, ఆందోళనలు మాత్రం ఆగడం లేదు.

# యథాతథంగా వడ్డీ రేట్లు.. ఆర్బీఐ



**న్యూఢిల్లీ : - ఫిబ్రవరి 06 (మహాప్రభ )**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ద్రవ్య పరపతి విధాన సమీక్షలో భాగంగా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. రెపో రేటులో ఎలాంటి మార్పు చేయకుండా 5.25 శాతం వద్దనే కొనసాగిస్తున్నామని తెలిపారు. గతేడాది పలుమార్లు వడ్డీ రేట్లలో కోతలు విధించిన ఆర్‌బీఐ, ఈ సారి అలాగే ఉంచింది. దీనివల్ల హోమ్ లోన్, కార్ లోన్ వంటి రుణాల మీద వడ్డీ భారం పెరగదు. ఇది సామాన్యులకు పెద్ద ఊరట.

# తైవాన్‌కు ఆయుధ సరఫరాలపై వివేకంతో వ్యవహరించండి

## ట్రంప్‌కు జిన్‌పింగ్ హెచ్చరిక

**బీజింగ్/వాషింగ్టన్ ఫిబ్రవరి 06 (మహాప్రభ )**



తైవాన్‌కు ఆయుధాల సరఫరా విషయంలో వివేకంతో వ్యవహరించాల్సిందిగా చైనా నేత జిన్‌పింగ్ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను హెచ్చరించారు. రెండు దేశాల అధినేతల మధ్య బుధవారం టెలిఫోన్ సంభాషణ జరిగింది. ఆ వివరాలను చైనా విదేశాంగ శాఖ ఓ ప్రకటన రూపంలో తెలియజేసింది. 'చైనా-అమెరికా సంబంధాలలో తైవాన్ అత్యంత ముఖ్యమైన విషయమని జిన్‌పింగ్ నొక్కి చెప్పారు. చైనా తన సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను విధిగా పరిరక్షించుకోవాల్సి ఉంది. తైవాన్ వేరుపడడాన్ని ఎన్నటికీ అనుమతించదు. కాబట్టి తైవాన్‌కు ఆయుధ సరఫరాల విషయంలో అమెరికా వివేకంతో, జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది' అని ఆ ప్రకటన వివరించింది.

**ట్రంప్ ఏమన్నారంటే...**

కాగా తైవాన్ భవిష్యత్తు సహా అనేక అంశాలపై జిన్‌పింగ్‌తో చర్చించానని ట్రంప్ తెలిపారు. జిన్‌పింగ్‌తో సంభాషణ అద్భుతంగా జరిగిందని, అన్ని విషయాలపై కూలంకషంగా చర్చించామని ఆయన ట్రూత్ సోషల్‌లో వివరించారు. ఉక్రెయిన్‌లో రష్యా సాగిస్తున్న యుద్ధం, ఇరాన్‌తో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, అమెరికా నుంచి చమురు-గ్యాస్ కొనుగోళ్లు కూడా ప్రస్తావనకు వచ్చాయని చెప్పారు. ఏప్రిల్‌లో చైనాలో పర్యటించాలని భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో అమెరికా నుంచి 20 మెట్రిక్ టన్నుల సోయాబీన్ కొనుగోలును చైనా పరిశీలిస్తోందని అన్నారు.

## మూడు నెలల్లో కొత్త
# రాజకీయ పార్టీ

మొదటి తరువాయి



వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నా నన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్..

మొదటి తరువాయి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భమ్రాగడ్ తాలూకాలో గురువారం నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇందులో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తోపాటు పలు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో దీపక్ చిన్న మాధవి (38) తీవ్రంగా గాయపడటంతో అతడిని హెలికాప్టర్‌లో భమ్రాగడ్‌లోని ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో అధికారి కూడా గాయపడగా.. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.


## ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి..

మొదటి తరువాయి

పాలీ క్లినిక్‌లకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఆత్మాహుతి దాడి నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ విధించారు. ఈ దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆత్మాహుతికి ఎవరు పాల్పడ్డారు.. ఏ పేలుడు పదార్థం వాడారు వంటి అంశాలపై ఇంకా విచారణ కొనసాగుతోంది. ఈ దాడిలో పేలుడు తీవ్రత ఎక్కువగా ఉంది. మసీదు గేటుతోపాటు, చుట్టుపక్కల బిల్డింగులు కూడా ధ్వంసమయ్యాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. శరీర భాగాలు చాలా దూరం ఎగిరిపడ్డాయి. ప్రస్తుతం అక్కడి దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. గత నవంబర్‌లో కూడా ఇస్లామాబాద్‌లో ఇలాంటి దాడే జరిగింది. అప్పటి ఘటనలో 12 మంది మరణించగా, 30 మందికిపైగా గాయపడ్డారు. ఇక.. తాజా ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

మొదటి తరువాయి



అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు. ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు..

## అఖండ భారతాన్ని ఖండఖండాలుగా చేస్తాం..

మొదటి తరువాయి

పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. నక్వీకి 26/11 పేలుళ్లకు సంబంధం ఉంది. దేశంలో అనేక దాడులకు సూత్రధారి అయిన హఫీజ్ సయీద్‌తో కూడా అతడికి సన్నిహిత సంబంధాలున్నాయి. నక్వీ బహిరంగ వ్యాఖ్యల ద్వారా పాకిస్తాన్.. ఇండియాకు వ్యతిరేక శక్తులకు ఎలా ఆశ్రయం ఇస్తుందో మరోసారి ప్రపంచానికి తెలిసి

# మెరిసిన యంగ్ ఇండియా

మొదటి తరువాయి

మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన భారత్.. ఓపెనర్లు శుభారంభాన్ని అందించారు. డాషింగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ తనదైన శైలిలో ఇంగ్లాండ్ బౌలర్లను ఊచకోతకోశాడు. సెమీఫైనల్‌లో సెంచరీ కొట్టిన ఆరోన్ జార్జ్ స్వల్ప పరుగులకే పెవిలియన్ చేరినా..మరో ఎండ్‌లో వైభవ్ దూకుడును కొనసాగించాడు. జార్జ్ ఔట్‌తో క్రీజులోకి కెప్టన్ మాత్రే వైభవ్‌కు పూర్తి తోడ్పాటు అందించాడు. ఇద్దరు కలిసి ఎడాపెడా షాట్‌లతో ఇంగ్లాండ్ బౌలర్లను బెంబేలెత్తించారు. వైభవ్ వీరాబాదుడు ముందు బ్రిటన్ బౌలర్లు తెలిపోయారు. 55 బంతుల్లో సెంచరీ కొట్టిన వైభవ్..ఆ తర్వాత తన ఆటలో వేగం పెంచాడు. కేవలం 17 బంతుల్లో 50 రన్స్ చేసి 150 మార్క్‌ను ఆందుకున్నాడు. ఓ దశలో డబుల్ సెంచరీ చేస్తాడని అందరూ ఊహించిన తరుణంలోనే..మోర్గాన్ వేసిన 25 ఓవర్లో పరుగుల సునామీ వైభవ్(175-15 ఫోర్లు, 15 సిక్స్) భారీ షాట్ ఆడబోయి కీపర్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అంతకు ముందు కెప్టెన్ మాత్రే అర్థ సెంచరీ చేసి ఔట్ అయ్యాడు. వీరిద్దరి




విధ్వంసకార బ్యాటింగ్‌తో స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. లమ్మెన్ వేసిన 8ఓవర్లో 15, మింటో వేసిన 9 ఓవర్లో 18, ఆమేద్ వేసిన 15ఓవర్లో 15, ఆమేద్ వేసిన 17ఓవర్లో 3సిక్సలు ఓ ఫోర్‌తో 22 పరుగులతో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. గ్రీన్ వేసిన 21ఓవర్లో 19, ఆల్ బర్ట్ వేసిన 22ఓవర్లో 27, మోర్గాన్ వేసిన 25 ఓవర్‌లో25 రన్స్‌ను పిండుకున్నాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇతర బ్యాటర్లు మల్హోత్రా 30,కుందా 40, కై చౌహన్ 37 రన్స్ లతో ఇంగ్లాండ్‌కు కొండంతా లక్ష్యాన్ని(411) ముందుంచారు. ఇంగ్లాండ్ బౌలర్లు మింటో 3, మోర్గాన్, గ్రీన్ రెండు వికెట్లు, లమ్మెన్ ఒక వికెట్ తీశారు ఆ తర్వాత చేధనకు దిగిన ఇంగ్లాండ్..ఓపెనర్లు నిరాశపరిచారు. ఇండియన్ పేస్ ద్వయం ధాటికి బ్రిటన్ బ్యాటర్లు తీవ్ర ఇబ్బంది పడ్డారు.రెండు ఓవర్లు ముగిసిన కూడా పరుగుల ఖాతా తెరలేదు. నాలుగో ఓవర్లో జే మోర్స్ రూపంలో ఇంగ్లాండ్ తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత నెమ్మదిగా క్రీజులో కుదురుకోని బీజే డాకిన్స్ 66 పరుగులు చేసి ఔటైయాడు. బీఏ మాయస్ 45, టీహెచ్ రీ 31 రన్స్ తో రాణించారు. చివరిలో మిట్టన్ (28) తో కలిసి సీఎం ఫాల్కనర్(115) వీరోచితంగా పోరాడి బ్రిటన్ విజయంపై ఆశలు పెంచాడు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఓ ఎండ్‌లో వికెట్లు పడటంతో ఇండియా విజయం లాంఛనమైంది.

# నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శం


మొదటి తరువాయి

మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను భారంగా భావించకూడదు.

మొదటి తరువాయి

కలలు కనకపోవడం నేరం. కచ్చితంగా కలలు కనాలి. కానీ కలల్ని అనుకుంటే సరిపోదు. దానికితగ్గట్టుగా కార్యాచరణ ఉండాలి. జీవితంలో ప్రతిదానిలో సమతుల్యత ఉండాలి. మీరు ఒకవైపే వంగి ఉంటే కచ్చితంగా పడిపోతారు' అని మోదీ అన్నారు. నైపుణ్యాలు రెండు రకాలు. జీవిత నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు. ఎవరైనా దేనిపై దృష్టి పెట్టాలని నన్ను అడిగితే.. రెండింటిపై దృష్టి పెట్టమని చెబుతాను. ఇవి రెండు ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. అధ్యయనం చేయకుండా, గమనించకుండా, జ్ఞానాన్ని అన్వయించకుండా ఏదైనా నైపుణ్యాన్ని సంపాదించచ్చా? నైపుణ్యం ప్రారంభం జ్ఞానంతోనే.. దాని ప్రాముఖ్యతను తక్కువ అంచనా వేయలేము అని ప్రధాని విద్యార్థులకు సలహానిచ్చారు. విద్యను భారంగా భావించకూడదు. ఇందులో చొరవ, ప్రమేయం ఉండాలి. చిన్న చిన్న చదువులు విజయాన్ని అందివ్వవు. జీవితం కేవలం పరీక్షల గురించి కాదు. విద్య మన అభివృద్ధికి ఒక మాధ్యమం మాత్రమే. మార్కులపై మాత్రమే దృష్టి పెట్టకుండా.. ప్రతి ఒక్కరూ




తరగతి గదులు, పరీక్షలకు మించి జీవితంలో మెరుగుదలపై దృష్టి పెట్టాలి. కొన్నిసార్లు ఉపాధ్యాయులు పరీక్షలకు ముఖ్యమైన వాటిని మాత్రమే బోధిస్తారు. కానీ మంచి ఉపాధ్యాయుడు ప్రతిదీ బోధిస్తాడు. మొత్తం మెరుగుదలపై దృష్టి పెడతాడు అని మోదీ అన్నారు.

ఈ సందర్భంగా అంధుల మహిళా క్రికెట్ టీమ్ సభ్యులను కలిసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 'వారికి ఇళ్లు లేవు. వారు అంధులు. అయినప్పటికీ వారు ఆడటం నేర్చుకుని, వారి వైకల్యం ఉన్నప్పటికీ ఈ స్థాయికి చేరుకున్నారు. నేను వారి కథలు విన్నప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి' అని ఆయన అన్నారు. కంఫర్ట్ జోన్ జీవితాన్ని రూపొందిస్తుందనే భ్రమలో మనం ఉండకూడదు. మనం ఎలా జీవిస్తామో దాని ద్వారా జీవితం ఏర్పడుతుంది. 2047 నాటికి మీరందరూ 35 -- 40 సంవత్సరాల మధ్య ఉంటారు. వికసిత్ భారత్‌ను నిర్మించడానికి నేను ఎవరి కోసం కష్టపడి పనిచేస్తున్నాను? మీరు కూడా దాని కోసం పని చేయకూడదా? అని అడిగారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు ఇవ్వాలని యువ భారతీయులకు పిలుపినిచ్చారు. మనం భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగించాలి అని నొక్కి చెప్పాలని ఆయన అన్నారు. గతేడాది సెప్టెంబర్ 17కి నాకు 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. నాకు ఇంకా 25 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి. నేను గతాన్ని లెక్కించను. మిగిలిఉన్నదాన్ని లెక్కించను. నేను ఎల్లప్పుడూ రాబోయే వాటిపై దృష్టి పెడతాను. విద్యార్థులు గత వైఫల్యాల గురించి ఆలోచించకుండా భవిష్యత్తు అవకాశాలపై దృష్టి పెట్టాలని మోడీ విద్యార్థులను కోరారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి

మొదటి తరువాయి

జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## సంపాదకీయం

# బానిస భావజాలంలో విమర్శల జోరు !



గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్దత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు

# వెండి ఆభరణాల చోరీ కోసం.. మంచంతో సహా వృద్ధురాలిని ఎత్తుకెళ్లిన దొంగలు

**జైపూర్ న్యూఢిల్లీ : – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
వెండి ధరలు పెరుగడంతో ఇప్పుడు దొంగల దృష్టి దీనిపై పడింది. వృద్ధురాలి ఒంటిపై ఉన్న సంప్రదాయ వెండి ఆభరణాల చోరీ కోసం కొందరు ప్రయత్నించారు. ఇంటి వరండాలో నిద్రించిన ఆమెను మంచంతో సహా ఎత్తుకెళ్లారు. రాజస్థాన్‌లోని భిల్వారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం రాత్రి కోథియా గ్రామం మాజీ సర్పంచ్ నాథీ దేవి మాలి ఇంట్లో చోరీకి దొంగలు ప్రయత్నించారు. ఇంటి వరండాలో నిద్రించిన నాథీ దేవి అత్త అయిన 90 ఏళ్ల చోటీ దేవి చేతులు, కాళ్లకు 1.5 కేజీల వెండి కంకణాలు, ఆభరణాలు ఉండటాన్ని వారు గమనించారుకాగా, ఇంట్లో నిద్రించిన కుటుంబ సభ్యులు బయటకు రాకుండా ఉండేందుకు దొంగలు డోర్‌కు తాళం వేశారు. మంచంపై నిద్రిస్తున్న చోటీ దేవి అరవకుండా ఆమె నోరు మూశారు. మంచంతో సహా ఆ వృద్ధురాలిని సమీపంలోని పొలం వద్దకు మోసుకుని వెళ్లారు. ఆమె కాళ్లు, చేతులు కట్టేశారు. వాటికి ఉన్న వెండి కంకణాలు తొలగించేందుకు



ప్రయత్నించారు. మరోవైపు అలికిడికి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు మేల్కొన్నారు. ఇంటి బయట నిద్రించిన చోటీ దేవి మంచంతో సహా కనిపించకపోవడంతో ఆందోళన చెందారు. డోర్‌కు తాళం వేసి ఉండటాన్ని గమనించి ఇరుగుపొరుగు వారిని అలెర్ట్ చేశారు. వారు వచ్చి డోర్‌కు ఉన్న తాళం పగులగొట్టారు. అంతా కలిసి చోటీ దేవి కోసం వెతకసాగారు. అయితే గ్రామస్తులు రావడం చూసిన దొంగలు వృద్ధురాలిని ఆ పొలంలో వదిలేసి పారిపోయారు. అక్కడ కాళ్లు, చేతులు కట్టేసి మంచంపై ఉన్న చోటీ దేవిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గుర్తించి ఇంటికి తీసుకెళ్లారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు.

# పరీక్షలు పండుగల లాంటివి, భారంగా భావించొద్దు

## -విద్యార్థులతో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ : – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
పరీక్షలు పండుగల లాంటివని, వాటిని భారంగా భావించవద్దని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. కేవలం మార్కులపైన మాత్రమే దృష్టిపెట్టి చదవద్దని, జీవితాన్ని మెరుగుపర్చుకోవడం కోసం చదవాలని సూచించారు. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించే ఉద్దేశంతో బోర్డు పరీక్షలకు ముందు ప్రధాని మోదీ వారితో ఇంటరాక్ట్ అయ్యారు. 'పరీక్షా పే చర్చ ' 9వ ఎడిషన్‌లో ఆయన మాట్లాడారు.కంఫర్ట్‌గా ఉండాలనుకోవడం కరెక్ట్ కాదని విద్యార్థులకు ప్రధాని సూచించారు. కంఫర్ట్ జోన్స్ జీవితాన్ని తీర్చిదిద్దలేవని చెప్పారు. అందరి సలహాలు తీసుకోవాలని, కానీ మీకు నచ్చిన విధంగా మీ జీవన విధానాన్ని




మలుచుకోవాలని ప్రధాని సూచించారు. ముక్కలు ముక్కలుగా చదివే చదువు విజయాన్ని అందించదని ప్రధాని చెప్పారు. మీ పేరెంట్స్, టీచర్స్, తోటి విద్యార్థులు ఏమంటున్నారనేది విషయం కాదని, వారి సూచనలు మనసులో పెట్టుకుని మీకు నచ్చిన దారిలో నడవాలని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీలోని తన నివాసానికి వచ్చిన విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. గత ఏడాది అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థుల్లో ఒక్కరి పేరైనా మీకు గుర్తుందా..? అని ఈ సందర్భంగా ప్రధాని ప్రశ్నించారు. అందుకు విద్యార్థులు బదులిస్తూ 'లేదు' అనే సమాధానం ఇచ్చారు. మళ్లీ ప్రధాని స్పందిస్తూ.. 'మార్కులకు ఉన్న ప్రాధాన్యం అంతే.. అప్పటికప్పుడు బాగా పొగుడుతారు. ఆ తర్వాత కొద్దికాలానికే మర్చిపోతారు. కాబట్టి మార్కుల కోణంలో కాకుండా జీవితాన్ని మెరుగుపర్చుకునే కోణంలో విద్యాభ్యాసం చేయాలి' అని సూచించారు.

# మేమడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ప్రధానికి లేదు

**న్యూఢిల్లీ : – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే శుక్రవారం సభలో మోడీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన సభలో మాట్లాడుతూ.. తానడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ప్రధానికి లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో సభను నడపాలను కోరుకోవడంలో లేదని ఖర్గే ఆరోపించారు. పార్లమెంటు వెలుపుల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'పదే పదే అబద్ధాలు చెప్పడమే మోడీ పని. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు గురువారం సమాధానమిచ్చారు. అయితే ప్రధాని 97 నిమిషాల ప్రసంగంలో ఒక్కటైనా ముఖ్యమైన విషయం లేదు. రాష్ట్రపతి ప్రసంగంపై మేము చేసిన ప్రతిపాదనలపై ఏ ఒక్కదానికీ ప్రధాని సమాధానమివ్వలేదు. ఆయన



100, 75, 50 సంవత్సరాలు అని ఏదేదో మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆర్మీ మాజీ చీఫ్ నవరణె పుస్తకం విషయాన్ని ప్రస్తావించగానే పాలకపక్షం మొత్తానికి నొప్పి కలిగింది. నిజం ఏమిటంటే మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం మోడీకి లేదు' అని అన్నారు. మేము సిక్కులను అవమానించామని మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిక్కులను ఎంతో గౌరవిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన్మోహన్‌సింగ్ ఆర్థికమంత్రిగా, ప్రధానమంత్రిగా పనిచేశారు. నరేంద్రమోడీ సిక్కులను, దళితులను లేదా ఆదివాసీలను గౌరవించరు. నరేంద్ర మోడీ మనసులో ఉన్న ఏకైక విషయం ఇతరులను ఎలా తక్కువ చేయాలనేది మాత్రమే అని ఖర్గే ఆరోపించారు. మోడీని నెహ్రూను విమర్శించారు. కానీ నెహ్రూ మోడ్రన్ ఇండియా స్థాపకుడు. ఆయన ప్రభుత్వ రంగాన్ని స్థాపించారు. కానీ మోడీ వాటిని దివాలా తీసిన కర్మాగారాలని పిలుస్తున్నారు. దేశంలో ఒక్క గడియారం కూడా తయారు కానప్పుడు ప్రభుత్వ రంగం ముందుకు వచ్చింది. కానీ ప్రభుత్వ రంగాన్ని కాపాడటానికి బదులుగా నరేంద్ర మోడీ దానిని కూల్చేందుకు పనిచేశారు. నరేంద్రమోడీకి సిద్ధాంతం లేదు. దేశాన్ని నడిపించే దార్శనికత లేదు అని ఖర్గే ఆరోపించారు.

# లోక్‌సభలో కొనసాగిన గందరగోళం.

**న్యూఢిల్లీ : – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
లోక్‌సభ లో గందరగోళం ఇవాళ కూడా కొనసాగింది. రాజ్యసభలో గురువారం ప్రధాని మోదీ మాట్లాడుతూ చేసిన విమర్శలపై విపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తంచేశారు. లోక్‌సభలో తమ నాయకుడికి మాట్లాడే అవకాశం ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. పలువురు సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వినిపించుకోకపోవడంతో



సభను సోమవారానికి వాయిదా వేశారు.లోక్‌సభలో ఈ బడ్జెట్ సెషన్‌లో ఇప్పటికే 19 గంటల 13 నిమిషాల సమయం వృథా అయ్యిందని స్పీకర్ తెలిపారు. సభను సోమవారం ఉదయం 11 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా పార్లమెంట్‌లో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఈ నెల 13తో ముగియనున్నాయి. మార్చి 9న రెండో విడత సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 9 నుంచి లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చ జరుగనుంది.

# ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు



**నల్లగొండ, – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం పిలుపునిచ్చారు. శుక్రవారం తిప్పర్తిలో ఆశ వర్కర్స్ ఆధ్వర్యంలో పీహెచ్‌సి వద్ద, వివోఎ ఆధ్వర్యంలో ఏపీఎం గారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన, విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ, వివోఎ వర్కర్స్ సమస్యలను పరిష్కరించి వారికి కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని, ఆశలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని ఆయన అన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బిక్షం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు దాసరి నిర్మల, ఎలుక కోటిరెడ్డి, ఎండి రూమాన, అనిత దానమ్మ, పూలమ్మ, అ. విజయ, ప్రేమలత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సాయం



**కడ్తాల్, – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
కడ్తాల్ మండలం గానుగుమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలో కానుగు భాయ్ తండా లో గురువారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ నేనావత్ బుజ్జి మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ నేనావత్ బుజ్జి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఏ సహాయం చేయడానికి అయినా ముందుంటుందని తన చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.5 వేల రూపాయలను నేనావత్ బుజ్జి కుటుంబానికి అందించారు. అదే విదంగా మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ హనుమ హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని ఆటో నడుపుతూ హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఎప్పుడు ఏలాంటి సాయం ఉన్న తను ఉన్నానని భరోసా కల్పించి తక్షణసాయంగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.5 రూపాయలను కేతావత్ హనుమ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీను నాయక్, ప్రేమ జవహర్లాల్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, మాజీ ఎంపిటిసి సక్రి, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ రైతు సమితి అధ్యక్షులు నరసింహ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్, వార్డు సభ్యులు చాంది, లక్ష్మణ్, నాగార్జున మాజీ ఉపసర్పంచ్ శారద, పాండు, నాయకులు భీమన్, శంకర్, జగన్, భాస్కర్, హరి, రాజశేఖర్, గోపాల్, పత్తి రాందాస్, కళ్యాణ్, శీను, చందర్ , రవి, కిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రిక సమాజంలో మానవ సంబంధాల మార్పు



**హైదరాబాద్, – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
నేటి ఆధునిక సమాజం సాంకేతికంగా ఎన్నో ముందడుగులు వేసినా, భావోద్వేగ పరంగా వెనుకబడిపోతోందన్నది కాదనలేని వాస్తవమని సామాజిక కార్యకర్త నీల రవీందర్ పేర్కొన్నారు. ఒకప్పుడు మనుషుల మధ్య ఉండే ప్రేమ, ఆప్యాయత స్థానంలో ఇప్పుడు అవసరం, ప్రయోజనం వచ్చి చేరిందని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వందల మందితో టచ్‌లో ఉన్నా, మనసు విప్పి మాట్లాడటానికి ఒక్కరు కూడా లేని ఒంటరితనం పెరుగుతోందని వివరించారు. సంబంధాలు ఎక్కువగా 'గివ్ అండ్ టేక్' ధోరణిలో సాగుతున్నాయని, ప్రయోజనం తీరిపోగానే బంధాలు బలహీనపడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. వేగవంతమైన జీవనశైలి కారణంగా ఓర్పు తగ్గిపోవడం, చిన్న విభేదాలకే విడాకులు, స్నేహ విరహాలు పెరుగుతున్నాయని, అవతలి వ్యక్తి కోణంలో ఆలోచించే సహానుభూతి క్రమంగా కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాడ్జెట్స్‌తో గడిపే సమయం పెరగడం, ఉమ్మడి కుటుంబాల నుంచి వ్యష్టి కుటుంబాలకు మారడం వల్ల పిల్లల్లో సామాజిక స్పృహ, బంధాల పట్ల గౌరవం తగ్గుతోందని ఆయన పేర్కొన్నారు. మనిషిని మనిషిగా ప్రేమించడం నేర్చుకోవాలని, సెల్‌ఫోన్లకంటే పక్కన ఉన్న మనుషులకు ప్రాధాన్యత ఇవ్వాలని, బంధాలలో నాణ్యత ఉండాలని రవీందర్ సూచించారు. సంబంధాలు కేవలం రక్త సంబంధాలు లేదా స్నేహాలు మాత్రమే కాకుండా, మానసిక ఆరోగ్యానికి పట్టుకొమ్మలని, ఈ యాంత్రిక ప్రపంచంలో మనల్ని మనం కోల్పోకుండా ఉండాలంటే హృదయపూర్వక అనుబంధాలను పెంపొందించుకోవడం అత్యవసరమని ఆయన అన్నారు.

# ప్రజలకు భరోసా కల్పించేందుకే కవాతు నిర్వహణ...



**దుబ్బాక – ఫిబ్రవరి 06 (మహాప్రభ)**
ఈనెల 11న పురపాలక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దుబ్బాక పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, వారి భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించినట్లు సిద్దిపేట జిల్లా ట్రైని ఐపీఎస్ ఆఫీసర్ అయోష ఫాతిమా తెలిపారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఆందోళనాలు జరిగే అవకాశం ఉన్నట్లయితే ప్రజలు తక్షణమే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుబ్బాక సిఐ రాజేష్, దుబ్బాక, భూశీపల్లి, మిరుదొడ్డి ఎస్ఐ లు కీర్తి రాజు, హరీష్, సమత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంజీవనిలా సీఎం రిలీఫ్ ఫండ్

**-కష్టకాలంలో అండగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు నాయుడు**
**-26 లబ్ధిదారులకు రూ 27 లక్షల 19 వేలు సాయంలి**
**-ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



**ఫిబ్రవరి 6 (సూళ్లూరుపేట) మహాప్రభ ప్రతినిధి.**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా 26 మంది లబ్ధిదారులకు రూ 27 లక్షల 19 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం ఈ రెండు సంవత్సరాలలో 4 కోట్ల19 లక్షలు చెక్కులు పంపిణీ చేశామని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఎంతో అండగా నిలుస్తున్నారని, వైద్యబిల్లులతో దరఖాస్తు చేసుకున్న వారికి ఉదారంగా సాయం అందిస్తున్నారని, పేదలందరి తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ధన్యవాదములు తెలియజేశారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 19వార్డ్ గా గెలిపించండి వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా.

**బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గొల్ల బోయిన సునీల్..**



**మెదక్ జిల్లా–6ఫిబ్రవరి (మహాప్రభ)**
మెదక్ మున్సిపాలిటీలో ఈనెల 11 న ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా శుక్రవారం రోజు బి ఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గొల్ల బోయిన సునీల్ ఫతేనగర్, చమన్, మిషన్ కాంపౌండ్ కాలనీ, గాంధీనగర్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ అభ్యర్థిగా కెసిఆర్, కేటీఆర్, పద్మాదేవేందర్ రెడ్డి టికెట్ నామీద నమ్మకంతో ఇచ్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారి సౌజన్యంతో కాలనీలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఇంటింటి ప్రచారంలో బొట్టుపెట్టి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డ్ లో డ్రైనేజ్ సిసి రోడ్లు, వీధి లైట్లు వేయిస్తాను. అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. వీరి వెంట బి ఆర్ యస్ నాయకులు కాలనీ ప్రజలు మహిళలు యువకులు వృద్ధులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం...



**మెదక్ జిల్లా–06ఫిబ్రవరి (మహాప్రభ)**
మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి గారు, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి రామాయంపేటలో శుక్రవారం 3 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోత్. శ్రీనివాస్ నాయక్ తరఫున మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

## చేతి గుర్తుకు ఓటెయ్యండి వార్డు అభివృద్ధికి సహకరించండి

- 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నందాల స్వర్ణలత ప్రవీణ్



**దుబ్బాక – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
చేతి గుర్తుకే ఓటేసి తనను వార్డు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు అభ్యర్థిని నందాల స్వర్ణలత ప్రవీణ్ అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జి కోమటిరెడ్డి పద్మారెడ్డి, భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. బిజెపి, బి ఆర్ ఎస్, పార్టీలు ప్రజలకు ఏం చేయలేదన్నారు. కాంగ్రెస్ తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని అన్నారు. అనంతరం అభ్యర్థిని స్వర్ణలత మాట్లాడుతూ తనను గెలిపిస్తే బస్సు, త్రాగునీరు, రోడ్డు డ్రైనేజీ సమస్యలను పరిష్కారిస్తానని అన్నారు. గెలిపించిన వెంటనే రెండు వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి వార్డు ప్రజలకు ఉచిత మంచినీరుకు ఇంటింటికి అందిస్తానని అన్నారు. 7వ వార్డు అభివృద్ధి జరగాలంటే ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, శిలాజి నగర్ సర్పంచ్ రంజ నాయక్, ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్‌లో అంగన్వాడీ భవన నిర్మాణానికి 12 లక్షల నిధులు మంజూరు



**దుబ్బాక – ఫిబ్రవరి 06 (మహా ప్రభ )**
తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణానికి 12 లక్షల రూపాయలతో నిధులను మంజూరు చేసిన ఘనత దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తో ఫోటో మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ రెడ్డి (అమర్ ), సీనియర్ నాయకులు మద్దుల గాల్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి, లింగంపేట గ్రామ సర్పంచ్ గొడుగు జయలక్ష్మి నర్సింలు, తుక్కాపూర్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ అన్సర్, తొగుట మాజీ వైస్ ఎంపీపీ కూచి మహిపాల్ రెడ్డి, నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి, సిలివేరి రామ్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, లింగాల వెంకటిస్వామి, తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా–06ఫిబ్రవరి(మహాప్రభ)**
మెదక్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణ నాయకులతో కలిసి భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ అక్కిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ నాయకులతో కలిసి 25 వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా సోహెల్ మొహియుద్దీన్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా ఆ పార్టీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. పరిపాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు.గతంలో జరిగిన అభివృద్ధి, రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఖాజా సోహెల్ మొహియుద్దీన్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.

# రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





- నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోటే పనులు నిర్వహిస్తున్నారు.
- ఇంకా రెండు సంవత్సరాలు మాయ మాటలు చెప్పి సమయం వృధా చేస్తారు

**మహాప్రభ – ఫిబ్రవరి 06 – రామాయంపేట :**
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సభలో పాల్గొని సీనియర్ రిపోర్టర్ బసనపల్లి మల్లేష్ యాదవ్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోటే పనులు నిర్వహిస్తున్నారు ఇప్పుడు కొత్తగా ఒక ప్రోసిడింగ్స్ కూడా తీసుకురాలేదు ఇచ్చిన గ్యారంటీలు కూడా పూర్తి చేయలేదు చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకొని ఓటు అడగాలని అన్నారు,ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు దాటిన రామాయంపేటలో ఒక అభివృద్ధి కార్యక్రమం జరగలేదని ఎగ్దేవా చేశారు అలాంటి వారికి ఓటు వేసి మీ ఓటును వృధా చేసుకోకండి ఇప్పటికే కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు ఇక నమ్మరని చాటి చెప్పండి ఇంకా రెండు సంవత్సరాలు మాటా మాయలు చెప్పి వృధా చేస్తారని ఆ తర్వాత ఎన్నికలు వస్తాయని అప్పుడు టిఆర్ఎస్ పార్టీ గెలుపొందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం....!!

-దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ లో ఈరోజు ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ 17 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కంచర్ల శివకుమార్
-17వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కంచర్ల శివకుమార్



**దుబ్బాక – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కంచర్ల శివకుమార్ అనే నేను మా కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి, చేయి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశాను. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి స్థానిక ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాను, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని వివరించి రానున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నటువంటి మీ కంచర్ల శివకుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరాను. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి, వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాను, పట్టణంలో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, కర్నాల శ్రీనివాస్ రావు, బాలు, కీసర స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తనకల్లు మండలంలో శ్రీ సేవ హోమ్ కేర్ సర్వీస్ ప్రారంభోత్సవం

**వృద్ధులకు రోగులకు నాణ్యమైన సేవలు అందిస్తాం : కోఆర్డినేటర్ రవిచంద్ర**



**తనకల్లు – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
ప్రస్తుతం సమాజంలో వృద్ధులు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి విశ్రాంతి అవసరమైన వారికి అత్యుత్తమ సంరక్షణ అందించే లక్ష్యంతో" శ్రీ సేవ హోమ్ కేర్ సర్వీస్" తనకల్లు మండలంలో నూతనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు ఇడగొట్టు రవిచంద్ర మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో కుటుంబ సభ్యులు పనుల ఒత్తిడి కారణంగా ఇంట్లోని వారిని సరైన విధంగా చూసుకోలేకపోతున్నారని, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన వారిని చూసుకోవడానికి, ఆసుపత్రులలో తీవ్రమైన ఆపరేషన్లు జరిగి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన వారిని చూసుకోవడానికి, క్యాన్సర్, కిడ్నీ సమస్యలు పక్షవాతం లాంటి రోగులను చూసుకోవడానికి ,వారి పనులు వారు చేసుకోలేకుండా ఉంటూ ఇంకొకరి మీద ఆధారపడిన వృద్ధులను చూసుకోవడానికి, ఇంటి వాతావరణంలోనే, కుటుంబ సభ్యుల మధ్యలోనే,అలాంటి వారికి "శ్రీ సేవ హోమ్ కేర్" ఒక వరంగా మారుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన, నర్సింగ్ చేసిన సిబ్బందిచే రోగులకు రోజువారి అవసరాల (స్నానం, భోజనం, మందులు) కోసం,వృద్ధులకు తోడుగా ఉంటూ వారి ఆరోగ్య సంరక్షణ, ఇంట్లోనే ఫిజియోథెరపీ సేవలు, ఆపరేషన్లు చేయించుకుని డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన వారికి డాక్టర్లు సూచించిన విధంగా, డాక్టర్ల సలహాలు మేరకే ఇంజక్షన్లు, సెలైన్ ఎక్కించడం, గాయాలకు డ్రెస్సింగ్ చేయడం లాంటివి శిక్షణ పొందిన, నమ్మకమైన సిబ్బందితో అతి తక్కువ ఫీజుతో 24/7 సేవలు "శ్రీ సేవ హోమ్ కేర్ సర్వీస్ " ద్వారా అందించబడతాయని తెలిపారు.

# సుభాష్ కుటుంబానికి రూ.1,08,200 ఆర్థిక సహాయం

**మర్రిగూడ, – ఫిబ్రవరి 06 (మహాప్రభ )**
మర్రిగూడ మండలం ఖుదాబక్షిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బోయపల్లి సుభాష్ కుటుంబానికి గ్రామప్రజలు మానవత్వంతో చేయూత అందించారు. సుభాష్‌కు ఇద్దరు కుమార్తెలు ఉండగా, కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా గ్రామంలోని ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయాన్ని సమకూర్చారు. ఈ విధంగా గ్రామప్రజలందరూ కలిసి మొత్తం రూ.1 లక్ష 8



వేల 200లను పోగుచేసి సుభాష్ కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు మాట్లాడుతూ, సుభాష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మిద్దె నరేష్, అరగంటి వెంకటయ్య, మిద్దె లింగస్వామి, బోయపల్లి వెంకటయ్య, బోయపల్లి రాజు, అయితగొని జంగయ్య, మిద్దె సురేష్, శశిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# చివరి గంటలో కొనుగోళ్లు.. 266 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్




ముంబై, ఫిబ్రవరి 6 :
దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. రిజర్వుబ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయంతో తొలుత అమ్మకాలకు మొగ్గుచూపిన మదుపరులు.. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో మధ్యాహ్నం తర్వాత తిరిగి కొనుగోళ్లకు మొగ్గుచూపారు. ఇంట్రాడేలో 82,925 పాయింట్ల కనిష్ఠ స్థాయికి పడిపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 83,580.40 వద్ద ముగిసింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే 266.47 పాయింట్లు బలపడింది. మరో సూచీ నిఫ్టీ 50.90 పాయింట్లు అందుకొని 25,693.70 వద్ద నిలిచింది. రిజర్వుబ్యాంక్ నిర్ణయం అంచనావేసినట్టుగా ఉండటంతో వడ్డీరేట్లకు సంబంధించిన రంగాలు షేర్లు తీవ్ర ఊగిసలాటలో ట్రేడయ్యాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్ లిమెటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లకు రుణాలు ఇవ్వడానికి బ్యాంక్‌లకు సెంట్రల్ బ్యాంక్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆర్థిక సంస్థల షేర్లు తీవ్ర ఒత్తిడికి గురైనప్పటికీ వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి సూచీలు లాభాల్లోకి వచ్చాయి.

**ఐటీ షేర్లలో అమ్మకాలు**

అంతర్జాతీయంగా కృత్రిమ మేధస్సు వినిమయం భారీగా పుంజుకుంటుండటంతో గ్లోబల్ మార్కెట్లో ఐటీ సంస్థల షేర్లు తీవ్ర ఆటుపోటులను ఎదుర్కొంటున్నాయి. ప్రధానంగా దేశీయ మార్కెట్లోనూ వరుసగా మూడో రోజూ ఈ సూచీలు భారీగా నష్టపోయాయి. హెక్సావేర్ టెక్నాలజీ షేరు 4.14 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు ఎల్‌టీఐమైండ్‌ట్రీ 2.26 శాతం, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 2.24 శాతం, టీసీఎస్ 1.69 శాతం, టెక్ మహీంద్రా 1.69 శాతం, విప్రో 1.14 శాతం, ఇన్ఫోసిస్ షేరు కూడా నష్టపోయింది.

# మరింత దిగిన పసిడి, వెండి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:
బంగారం, వెండి ధరలు మరింత తగ్గుముఖం పట్టాయి. పెట్టుబడిదారులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతో దేశీయంగా ధరలు భారీగా దిగొచ్చాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో వెండి ఏకంగా ఐదు శాతం వరకు తగ్గి రూ.2.55 లక్షలకు దిగిరాగా, పదిగ్రాముల బంగారం ధర రూ.1.57 లక్షలకు దిగొచ్చింది.కిలో వెండి ఏకంగా రూ.13 వేలు లేదా 4.85 శాతం తగ్గి రూ.2,55,000కు తగ్గింది. అంతకుముందు ఇది రూ.2.68 లక్షలుగా ఉన్నది. అలాగే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.3,400 లేదా 2.12 శాతం తగ్గి రూ.1,57,200కు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, పసిడి 4,943 డాలర్ల వద్ద ఉన్నది.

# సోనాలికా నయా ట్రాక్టర్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6
సోనాలికా సరికొత్తగా గోల్డ్ సిరీస్ ట్రాక్టర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. భద్రతకు పెద్దపీట వేయడంతోపాటు నిలకడ, రైతులు కోరుకుంటున్న విధంగా ఈ నయా ట్రాక్టర్లను తీర్చిదిద్దినట్టు ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ జాయింట్ ఎండీ రామన్ మిట్టల్ తెలిపారు.ఈ నూతన సీరిస్‌లో భాగంగా విడుదల చేసిన రెండు రకాల ట్రాక్టర్లు 3 సిలిండర్ ఈ3.5 ఇంజిన్, 3532 సీసీ కెపాసిటీ, 20 గేర్లు, 2,200 కిలోల సరుకును తీసుకెళ్లనున్నది.



## స్పోర్ట్స్

# నయా ఆల్‌రౌండర్ వరల్డ్‌కప్ కల చెదిరింది.. భారత స్క్వాడ్‌లో సిరాజ్..!





పొట్టి ప్రపంచకప్‌లో ఆడాలనుకున్న పేస్ ఆల్‌రౌండర్ హర్షిత్ రానా కల చెదిరింది. ఇటీవల అద్భుతంగా రాణించి స్క్వాడ్‌లోకి వచ్చిన రానా.. అనూహ్యంగా ఆరంభానికి ముందే టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మోకాలి గాయంతో బాధపడుతున్న అతడు వైదొలగడంతో.. అతడి స్థానంలో హైదరాబాదీ పేసర్ మహమ్మద్ సిరాజ్ వరల్డ్‌కప్ స్క్వాడ్‌లోకి వచ్చాడు. బీసీసీఐ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది.వైట్‌బాల్ ఫార్మాట్లో విశేషంగా రాణిస్తూ నయా ఆల్‌రౌండర్‌గా ఆవిర్భవించిన హర్షిత్ రానా ప్రపంచకప్ పోటీలకు దూరమయ్యాడు. దక్షిణాఫ్రికాతో వామప్ మ్యాచ్ అనంతరం గాయపడిన అతడు ఇంకా కోలుకోలేదు. మోగాలి గాయంతో ఇబ్బంది పడుతున్న ఈ పేసర్‌ను శుక్రవారం పరీక్షించిన ఫీజియోలు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దాంతో.. రానా స్థానంలో సీనియర్ పేసర్ సిరాజ్‌కు స్క్వాడ్‌లో చోటు దక్కింది. వరల్డ్‌కప్ రేపటి నుంచి ప్రారంభం కానుండగా ముంబైలోని వాంఖడేలో యూఎస్‌ఏతో టీమిండియా తలపడనుంది.

**భారత టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ :** అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇసాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్. వరుణ్ చక్రవర్తి. సిరాజ్. శుక్రవారం మీడియా సమావేశంలో పాల్గొన్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (ాబతీఋఎబఋతీఋఋజ) మాట్లాడుతూ రానా ఆడడంపై సందేహాలు వెలిబుచ్చాడు. 'దక్షిణాఫ్రికాతో వామప్ మ్యాచ్ తర్వాత హర్షిత్ రానా గాయపడ్డాడు. ప్రస్తుతానికైతే అతడి ఆరోగ్యం మెరుగవ్వలేదు. అలాఅనీ ప్రపంచకప్ నుంచి రానా వైదొలిగాడని చెప్పలేం. ఫిజియో అతడిని పరీక్షిస్తాడు. ఈరోజుతో మాకు రానా ఆరోగ్యంపై అప్‌డేట్ వస్తుంది.ఒకవేళ అతడికి ఇంకా నయం కాలేదంటే అది మాకు విచారకరం.అయితే.. ఆందోళన చెందాల్సిందేమీ లేదు. రేపు యూఎస్‌ఏతో ఆడేందుకు ఫిట్‌గా పదకొండు మంది ఉన్నారు. కానీ, కాంబినేషన్లను బట్టే స్క్వాడ్‌లోకి రానాను తీసుకున్నాం. ఇప్పుడు అతడు అందుబాటులో లేకుంటే మార్పులు చేయక తప్పదు. ప్రస్తుతం స్క్వాడ్‌లో అవసరమైనన్ని కాకాంబినేషన్లు ఉన్నాయి. ఏదిఏమైనా రానాను మిస్ కావాల్సి వస్తే అది ఒకింత కష్టమైన విషయమే' అని సూర్య వెల్లడించాడు.

# వైభవ్ అత్యంత వేగవంతమైన సెంచరీ



క్రికెట్ ప్రపంచంలో నేడు స్టార్స్‌గా గుర్తింపు పొందిన ఎందరో అండర్ -19 ప్రపంచకప్‌లో అదరగొట్టినవాళ్లే. వైభవ్ సూర్యవంశీ మాదిరిగానే ప్రత్యర్థులకు చుక్కలు చూపించి వార్తల్లోకి ఎక్కిన వాళ్లే. అప్పటి వరకు ప్రపంచానికి తెలియని వారి సత్తాను రికార్డులతో రుచి చూపించిన వాళ్లే. ఐపీఎల్ లాంటి టోర్నీ రావడంతో నేడు ఎక్కడెక్కడో ఉన్న వారంతా వెలుగులోకి వస్తున్నారు కానీ గతంలో అండర్ -19 అనేది యువ క్రికెటర్ల టాలెంట్ చూపించుకునే వేదికగా ఉండేది. అలాంటి వేదికపై ఎందరో సెంచరీలతో కదం తొక్కారు. అండర్ 19 వరల్డ్ కప్‌లో సెంచరీ చేయడమంటే ఆటగాడి లైఫ్‌ను మార్చుకోవడమే. అందుకే అందివచ్చిన అవకాశాన్ని వదులుకోకూడా ఉండేందుకు కుర్రాళ్లు పరుగులు వేట సాగిస్తుంటారు. అలాంటి పరుగులు వేటలో వైభవ్ సూర్యవంశీ ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోశాడు. 2026 అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 55 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇది అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యంత వేగవంతమైన సెంచరీ ఇదే. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్ చరిత్రలో అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో ఇది రెండో వేగవంతమైన సెంచరీ. ప్రపంచ కప్ ఫైనల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన ప్రపంచ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన విల్ మలాజుక్ పేరున ఉంది. సూర్యవంశీ ఇప్పుడు ఫైనల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డు నెలకొల్పాడు.

# బెన్ స్టోక్స్‌కు తీవ్ర గాయం

## ట్రైనింగ్ సెషన్‌లో ముఖం పగిలింది..

లండన్
ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ తీవ్రంగా గాయపడ్డాడు. ట్రైనింగ్ సెషన్ సమయంలో.. బంతి అతని ముఖానికి తాకింది. దీంతో అతని ముఖం వాచిపోయింది. దెబ్బ తగిలిన ఫోటోను స్టోక్స్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. క్రికెట్ బంతి దెబ్బ ఎలా ఉంటుందో చూడాలని తన ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడు. ఫోటోను పరిశీలిస్తే, స్టోక్స్ కుడి కన్ను వాచినట్లు ఉన్నది. చెంప, పెదవు కూడా దెబ్బతిన్నాయి. ముక్కు రంధ్రంలో దూది పెట్టి ఉన్న ఫోటోను స్టోక్స్ తన ఇన్‌స్టాలో పోస్టు చేశాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌కు ఇంగ్లండ్ కెప్టెన్‌గా స్టోక్స్ బాధ్యతలు నిర్వర్తించాడు. ఆ సిరీస్‌లో ఆస్ట్రేలియా 4-1 తేడాతో విజయం సాధించింది.



# ఓటీటీలోనూ శర్వానంద్ జోరు..

## 'నారీ నారీ నడుమ మురారి' ప్రైమ్ వీడియోలో నంబర్ వన్!




చార్మింగ్ స్టార్ శర్వానంద్ నటించిన తాజా రోమ్-కామ్ ఎంటర్‌టైనర్ 'నారీ నారీ నడుమ మురారి' థియేటర్లలో మంచి విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. విడుదలైన తొలి వారంనుంచే ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యూత్‌ను కూడా ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద సక్సెస్‌ఫుల్ రన్‌ను కొనసాగించింది. కామెడీ, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవింపుగా తెరకెక్కిన ఈ చిత్రానికి దర్శకుడు రామ్ అబ్బరాజు తనదైన స్టైల్‌లో ట్రీట్‌మెంట్ ఇచ్చి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శన పూర్తి చేసుకున్న ఈ మూవీ తాజాగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది.డిజిటల్ రిలీజ్ అయిన కొద్ది రోజులకే ఈ సినిమా ప్రైమ్ వీడియో ఇండియా ట్రెండింగ్ చార్ట్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. సాధారణంగా పెద్ద స్టార్ సినిమాలు లేదా భారీ బడ్జెట్ చిత్రాలకే ఓటీటీలో ఈ స్థాయి ఆదరణ దక్కుతుంటుంది. అయితే ఒక మీడియం రేంజ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇంత తక్కువ సమయంలో టాప్ పొజిషన్‌కు చేరుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మించగా, శర్వానంద్ సరసన సంయుక్త మీనన్ మరియు సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. వారి కెమిస్ట్రీ, సరదా సన్నివేశాలు, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలిచాయి. అలాగే సీనియర్ నటుడు నరేష్, సిరి హనుమంతు, సుదర్శన్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించి కథకు బలం చేకూర్చారు. ముఖ్యంగా కామెడీ ట్రాక్ ప్రేక్షకులను విపరీతంగా అలరించిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇక ఓటీటీలో ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో కూడా అందుబాటులో ఉండటం వల్ల అన్ని భాషల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ క్లీన్ ఎంటర్‌టైనర్‌గా పేరుపొందిన 'నారీ నారీ నడుమ మురారి' డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో కూడా అదే జోరును కొనసాగిస్తూ శర్వానంద్ కెరీర్‌లో మరో హిట్‌గా నిలుస్తోంది.


# కళ్లతోనే కట్టిపడేస్తున్న క్రేజీ బ్యూటీ డింపుల్ హయాతి..



గల్ఫ్ అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది అందాల భామ డింపుల్ హయాతి. 2017 విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు.. ఆతర్వాత ఈ ముద్దుగుమ్మ 2019లో యురేక సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇక వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేష్ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. 'జర్ర జర్ర ' పాటలో తన డాన్స్ తో పాటు అందాలతోనూ కవ్వించింది ఈ ముద్దుగుమ్మ. దాంతో ఈ బ్యూటీ క్రేజ్ పెరిగిపోయింది. ఈ బ్యూటీకోసం తెగ వెతికేశారు కుర్రాళ్లు. ఆ తర్వాత హీరోయిన్ గా రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో నటించింది. ఈ సినిమాలో తన అందాలతో అదరగొట్టింది. ఈ సినిమాలో బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. వరుస సినిమాలు చేసినప్పటికీ సక్సెస్ మాత్రం సాధించలేదు. ఆతర్వాత వచ్చిన రామబాణం, రీసెంట్ గా భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు కూడా డింపుల్ కు సక్సెస్ ఇవ్వలేదు. చాలాకాలంగా ఈ అమ్మడు సక్సెస్ కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కవ్విస్తుంది. గ్లామర్ ఫొటోలతో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ పిక్స్ కు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేసింది.

# దిల్ రాజు చేతికి 'టాక్సిక్'..

## బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్'కి యష్ గట్టి పోటీ




కన్నడ స్టార్ నటుడు యష్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ ప్యాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' తెలుగు రాష్ట్రాల పంపిణీ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరింది. ఈ సినిమాకు చెందిన థియేట్రికల్ హక్కులను రికార్డ్ ధరకు సొంతం చేసుకున్నాడు టాలీవుడ్ అగ్ర నిర్మాత, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధినేత దిల్ రాజు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి 'టాక్సిక్' పంపిణీ హక్కులను సుమారు రూ. 120 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. అయితే ఒక డబ్బింగ్ సినిమాకు ఈ రేంజ్‌లో పలకడం ఇదే తొలిసారి అని తెలుస్తుంది. ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. అదేరోజు బాలీవుడ్ నుంచి భారీ బడ్జెట్ చిత్రం రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్ 2' కూడా విడుదల కాబోతుంది. దీంతో ఈ రెండు చిత్రాల మధ్య బాక్సాఫీస్ వద్ద క్లాష్ ఖాయమని తెలుస్తుంది. మరోవైపు ఈ గట్టి పోటీ కారణంగా అడివి శేష్ నటించిన 'డెకాయిట్' చిత్రం తన విడుదల తేదీని మార్చి 19 నుండి ఏప్రిల్ 10కి వాయిదా వేసుకుంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా వస్తున్న 'టాక్సిక్' చిత్రంలో నయనతార, కియారా అద్వానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, కేవీఎన్ ప్రొడక్షన్స్ మరియు మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



# ఆషికా అందాల జాతర..

## స్టన్నింగ్ లుక్‌లో బ్యూటిఫుల్ ఫొటోస్

టాలీవుడ్ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా మంత్ర ముగ్ధులు అవ్వాల్సిందే. అంతలా ఈ అమ్మడు తన గ్లామర్‌తో ముచేస్తుంది. ఇక ఓ వైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు నెట్టింట తన గ్లామర్ ఫొటోస్‌తో అరాచకం సృష్టిస్తుంది.అందాల ముద్దుగుమ్మ ఆషికా నందమూరి కళ్యాణ్ రామ్ నటించి, అమిగోస్ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ ఫలితం ఎలా ఉన్నా ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. అంతలా మొదటి సినిమాతోనే అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.ఇక ఈ మూవీ తర్వాత ఏకంగా నాగార్జున సరసన ఛాన్స్ కొట్టేసింది. నాగార్జున సరసన నాసామిరంగ మూవీలో నటించింది. కానీ ఈ మూవీ హిట్ అందుకోలేకపోయింది. కానీ ఈ బ్యూటీ నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయని చెప్పాలి.ఇక దీని తర్వాత చాలా సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేసింది. ముఖ్యంగా రీసెంట్‌గా సంక్రాంతి పండుగ వేళ భర్త మహాశయులకు అనే సినిమాతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీ పర్వాలేదనిపించింది. వరసగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఈ బ్యూటీకి సరైన హిట్ మాత్రం పడలేదు.ఇక ఇవే కాకుండా ఈ అమ్మడు విశ్వంభర మూవీలో కూడా నటిస్తుంది. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నప్పటికీ, ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ స్టన్నింగ్‌లుక్ లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## మైత్రీ మూవీ మేకర్స్‌తో

# నవీన్ పోలిశెట్టి చిత్రం



'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com